


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి గురువారం 04-08-2022 సంపుటి : 03 సంచిక : 304 పేజీలు : 4 వెల : రూ 3-00


# జగనన్న తోడు నగదు జమ చేసిన సీఎం జగన్



అమరావతి: చిరు వ్యాపారులు చేసేది గొప్ప సేవ అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడారు. చిరు వ్యాపారుల కష్టాలు తన పాదయాత్రలో చూశానన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీ భారం లేకుండా లక్షల కుటుంబాలను ఆదుకున్నామని సీఎం అన్నారు. బుధవారం ఆయన 'జగనన్న తోడు' పథకం కింద వడ్డీ లేని రుణాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం మాట్లాడుతూ, చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, చేతి వృత్తుల వారికి వడ్డీకి లేని రుణాలు ఇస్తున్నామన్నారు. జగనన్న తోడు సాయం పొందుతున్న వారిలో 80 శాతం మహిళలేనని సీఎం జగన్ అన్నారు. మహిళా సాధికారితకు, సామాజిక న్యాయానికి ఇదే నిదర్శనమన్నారు. మన పాలనలో డీబీటీ.. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ అమలవుతోందన్నారు. వివిధ పథకాల ద్వారా నేరుగా రూ. 1.65 లక్షల కోట్లు అందించామన్నారు. తమకు తాము ఉపాధిని ఇవ్వడమే కాకుండా మరి కొంతమందికి కొద్దోగొప్పో ఏదో రూపంలో మిగతా వారికీ ఉపాధినిస్తున్నారునామమాత్రపు లాభాలతో చిరు వ్యాపారులు గొప్ప సేవలు అందిస్తున్నారువీరు చేసేది వ్యాపారం అనే కన్నా.. గొప్ప సేవ అనడంలో ఏమాత్రం సంకోచించాల్సిన అవసరంలేదులాంటి చిరు వ్యాపారులతోపాటు సంప్రదాయ చేతివృత్తులవారికీ ఇస్తున్నాంవడ్డీ వ్యాపారులమీద ఆధారపడకుండా, అధిక వడ్డీల భారాన్ని మోసే అవసరం లేకుండా వీరికి తోడుగా నిలుస్తున్నాంవేయి రూపాయలకు రూ. 100లు రోజు వడ్డీగా కట్టాల్సిన పరిస్థితులు గురించి నాకు పాదయాత్రలో చెప్పారునడ్డి విరిచే వడ్డీల భారాన్ని తప్పించి వీరికి అండగా నిలవడానికి ఈ పథకాన్ని వర్తింపు చేస్తున్నాంచెప్పిన మాటకు కట్టుబడి జగనన్న తోడు పథకంద్వారా చిరువ్యాపారులు, హస్తకళాకారులు, సంప్రదాయ చేతివృత్తుల వారిని వారికాళ్లమీద వారిని నిలబెట్టేలా వడ్డీలేని రుణాలు ఇస్తున్నాందేశవ్యాప్తంగా 34 లక్షలమంది వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులద్వారా తోడ్పాటు పొందితే.. అందులో దాదాపు సగంమందికి మన రాష్ట్రంలోనే రుణాలు పొందుతున్నారుదీనికి సహకరించిన ప్రతి బ్యాంకుకూ మనస్ఫూర్తిగా కృజ్ఞతలు పొందుతున్నాంసకాలంలో చెల్లించి రెండోసారి కూడా రుణం తీసుకున్నవారు 5.08 లక్షలమంది ఉన్నారువీరిందరి వడ్డీ భారాన్ని ప్రభుత్వంమే భరించిందిప్రతి ఆరు నెలలకు ఒకసారి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి వడ్డీని జమచేస్తున్నాంరుణం తీరిన తర్వాత తిరిగి రుణం పొందడానికి అర్హులవుతారుఒకసారి రుణాన్ని సకాలంలో చెల్లించి మళ్లీ తిరిగి రుణం పొందడానికి అర్హులు, ఇలా రుణం పొందేటప్పుడు రుణం మొత్తాన్ని ప్రతి విడతకూ రూ.వేయి చొప్పున పెంచేదిశగా బ్యాంకులతో మాట్లాడుతున్నానుసకాలంలో రుణాలు చెల్లించిన వారికి రూ. 48.48 కోట్లు వడ్డీలకింద ప్రభుత్వమే చెల్లించిందిగత ఆరునెలలకు సంబంధించిన రూ. 15.96 కోట్ల వడ్డీని బటన్ నొక్కి రీయింబర్స్ చేస్తున్నాంనేరుగా వారి ఖాతాల్లోనే జమచేస్తున్నాంజగనన్న తోడు ద్వారా లబ్ధి పొందినవారిలో 80శాతం మంది అక్క చెల్లెమ్మలే ఉన్నారుఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్క చెల్లెమ్మలే మరో 80శాతం మంది ఉన్నారుఇది మహిళా సాధికారితకు, సామాజిక న్యాయానికి కూడా నిదర్శనంగత



ప్రభుత్వంలో ఇలాంటి కార్యక్రమాలు జరగలేదుచిరు వ్యాపారులకు తోడుగా నిలవాలన్న ఆలోచన ఏరోజూ కూడా గత ప్రభుత్వంలో చేయలేదుగత ప్రభుత్వ పాలకులకు మనసు అనేది లేదు కాబట్టి.. ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడూ చేయలేదువారిది పెత్తందారీ మనస్తత్వం వారు బాగుంటే చాలు.. దుష్టచతుష్టయానికి మంచి జరిగితే చాలు:దోచుకో.. పంచుకో.. తినుకో.. పద్ధతి వారిదిఇప్పుడు మనం డీబీటీ అమలు చేస్తున్నాంలంచాలకు ఆస్కారం లేకుండా ప్రత్యక్ష నగదు బదిలీ చేస్తున్నాంనేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే జమచేస్తున్నాంజగనన్న్తోడు ద్వారా లబ్ధి పొందుతున్న చాలామందికి కూడా మన ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు అందుతున్నాయిప్రతి కుటుంబానికీ కనీసం 3-4 పథకాలు అందుతున్నాయిఅప్పుడూ అదే బడ్జెట్.. ఇప్పుడూ అదే బడ్జెట్..కాని ఈ పథకాలు గత ప్రభుత్వంలో ఎందుకు లేవు?అప్పుల్లో చూసినా.. గత ప్రభుత్వంతో పోలిస్తే.. అప్పులు తక్కువే సీఏజీ ప్రకారంఇప్పుడు పథకాలు ఎందుకు అందుతున్నాయంటే.. ఎక్కడా లంచాలు లేవు, వివక్షలేదు, అవినీతి లేదు

## మా చిన్నమ్మ మరణంపై విషప్రచారం చేయిస్తున్నారు: లోకేష్

అమరావతి: సీఎం జగన్ తన క్రిమినల్ రూపాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని టీడీపీ నేత లోకేష్ మండిపడ్డారు. "డోర్ నెంబర్‌కు సర్వే నెంబర్‌కు తేడా తెలియని కిరాయిగాళ్లతో మా చిన్నమ్మ మరణంపై విషప్రచారం చేయిస్తున్నారు. కోడికత్తి డ్రామా, బాబాయ్ గుండెపోటు అంటూ ఆస్కార్ రేంజ్ నటన, ఒకే కులం డీఎస్పీలకు ప్రమోషన్లు, పింక్ డైమండ్ పేరుతో విషప్రచారం చేశారు. నేడు తప్పుడు సర్వే నెంబర్లు సృష్టించి మా చిన్నమ్మ మరణంపై విషప్రచారం చేయబోయి బొక్కబోర్లా పడ్డారు'' అని లోకేష్ దుయ్యబట్టారు. తండ్రి శవాన్ని అడ్డుపెట్టుకుని సీఎం కావాలని సంతకాలు చేసిన నీచ చరిత్ర జగన్‌దని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో సానుభూతి కోసం బాబాయ్ మరణాన్ని వాడుకున్నారని, జనాన్ని దోచుకుని, నెత్తుటి కూడు తింటూ.. తరతరాల రక్తచరిత్రకు వారసుడు జగన్‌రెడ్డేనని చెప్పారు. చిన్నమ్మ ఉమామహేశ్వరి మరణంతో తాము విషాదంలో ఉంటే.. విషప్రచారం చేస్తూ వినోదం పొందుతారా? అని ప్రశ్నించారు. వైసీపీ (జఅఖ) నేతల పైశాచిక ఆనందానికి ఎక్స్‌పెయిరీ డేట్ దగ్గర పడింది జగన్‌రెడ్డి అని లోకేష్ హెచ్చరించారు.

# మువ్వన్నెల స్ఫూర్తిని క్షేత్రస్థాయికి చేర్చండి



న్యూఢిల్లీ భారత స్వాతంత్ర్య సంగ్రామం, తదనంతరం జాతి నిర్మాణంలోనూ మువ్వన్నెల జాతీయ పతాకం పోషించిన పాత్ర స్ఫూర్తిదాయకమని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. భారతదేశ స్వాతంత్ర్య సిద్ధికి 75 ఏళ్లు పూర్తవుతున్న ప్రత్యేకమైన సందర్భంలో త్రివర్ణ పతాకం స్ఫూర్తిని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రులు సహా ప్రతి భారతీయుడు కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశ అస్తిత్వంలో సంస్కృతి, సంప్రదాయాలతోపాటు జాతీయవాద భావన ఎంతో కీలకమన్న ఉపరాష్ట్రపతి, ఈ భావనను అనుక్షణం మనకు గుర్తుచేయడంలో మువ్వన్నెల పతాకం ప్రేరణాత్మకమని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా భారతీయులమంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలన్నారు. బుధవారం

**ఎంపీలు, కేంద్ర మంత్రులకు ఉపరాష్ట్రపతి సూచన**
**జాతీయవాద భావనే మన దేశ అస్తిత్వం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి**
**ఎర్రకోట వద్ద జెండా ఊపి తిరంగా బైక్ ర్యాలీని ప్రారంభించిన ఉపరాష్ట్రపతి**

ఢిల్లీలో ఎర్రకోట ప్రాంగణం నుంచి తిరంగా బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఉపరాష్ట్రపతి అంతకుముందు బైక్ ర్యాలీకి వచ్చిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్రమంత్రులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' (ఇంటింటికీ మువ్వన్నెల) కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందన్నారు. ఈ సందర్భంగా నిబంధనలకు అనుగుణంగా త్రివర్ణ పతాకం గౌరవాన్ని కాపాడుతూ క్రమశిక్షణతో జెండా వందనం చేయాలని ఆయన సూచించారు. దేశ స్వాతంత్ర్యం కోసం, ఐక్యత కోసం తన, మన, ధన, ప్రాణత్యాగాలు చేసిన వారందరినీ గుర్తుచేసుకుని వారి త్యాగాల స్ఫూర్తితో నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ముఖ్యంగా యువత మహనీయుల గురించి తెలుసుకోవాల్సిన అవసరాన్ని ఉపరాష్ట్రపతి నొక్కిచెప్పారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం సందర్భంగా సమాజంలో నెలకొన్న దురాచారాలను తరిమేయడంపైనా యువత దృష్టి సారించాలన్నారు. మహిళలకు సరైన గౌరవం కల్పించడంతోపాటు, దివ్యాంగులు, వెనుకబడిన వర్గాలకు చేయూతనందించినపుడే అందరినీ సమాజాభివృద్ధిలో భాగస్వాములు చేయగలమని ఉపరాష్ట్రపతి సూచించారు. సమృద్ధ భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజవయంతం చేసే విషయంలో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ చేస్తున్న కృషిని ఉపరాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రశంసించారు.

# సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌గా సురేష్ ఎన్ పటేల్



సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌గా సురేష్ ఎన్ పటేల్ నియాకమయ్యారు. సీవీసీ నియామకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఇటీవల ఆమోదించింది. రాష్ట్రపతి భవన్‌లో బుధవారం సురేష్ పటేల్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణస్వీకారం చేయించారు. సురేష్ పటేల్ గతేడాది జూన్ నుంచి ఆయన తాత్కాలిక సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (అఎఅ)గా పని చేస్తున్నారు. రాష్ట్రపతి భవన్‌లో ఉదయం 10 గంటలకు సీవీసీ ప్రమాణస్వీకారం కార్యక్రమం జరగ్గా.. సురేష్ పటేల్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు హాజరయ్యారు. సురేష్ పటేల్ ఇంతకు ముందు ఆంధ్రాబ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, సీఈవోగా సేవలందించారు. 2020, ఏప్రిల్‌లో ఆయన విజిలెన్స్ కమిషన్‌గా నియామకమయ్యారు. ఇంతకుముందు సీవీసీగా పనిచేసిన ఐఏఎస్ అధికారి సంజయ్ కొఠారీ గతేడాది జూన్ 24న పదవీ విరమణ చేశారు.

# టెన్త్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల..

అమరావతి: పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు బుధవారం (నేడు) విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విజయవాడలో ఉదయం 10 గంటలకు ఈ ఫలితాలను విడుదల చేశారు. 64.23 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. టెన్త్ సప్లిమెంటరీకి 2,02,648 దరఖాస్తు చేయగా.. 191800 మంది పరీక్షలు రాశారు. బాలురులో పాసైన వారి సంఖ్య 66458 ఉత్తీర్ణతా శాతం 60.83 శాతం. పాసైన బాలికల సంఖ్య 56678. ఉత్తీర్ణత శాతం 68.76 శాతం. మొత్తంగా బాలికలు, బాలురు కలుపుకుని 1,23,231 మంది పాసయ్యారు. అత్యధికంగా ప్రకాశం జిల్లాలో 87.52 శాతం ఉత్తీర్ణత రాగా.. పశ్చిమగోదావరి జిల్లా అత్యల్పంగా 46.66 శాతం ఉత్తీర్ణులయ్యారు. రెగ్యులర్, అడ్వాన్స్ సప్లిమెంటరీతో కలుపుకుని మొత్తంగా పదవ తరగతి పరీక్షలకి 6,06,070 పరీక్షలకి హాజరు కాగా.. 5,37,491 మంది ఉత్తీర్ణతా సాధించారు. మొత్తంగా ఉత్తీర్ణతా శాతం 88.68. ఈ ఒక్క సంవత్సరమే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలలో పాసైనవారిని రెగ్యులర్ పాస్‌గా పరిగణిస్తామని, కోవిడ్ కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు.




# ధరలపై కేంద్రం దిద్దుబాటు చర్యలు చేపట్టాలి: వైఎస్సార్‌సీపీ ఎంపీలు

ఢిల్లీ: దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, కేంద్రం దదిద్దుబాటు చర్యలు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ఈ రెండేళ్లలో ధరలు రెండు రెట్లు పెరిగాయి. దిగుమతులు పెరిగిపోవడం వల్ల ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. జీడీపీ తొమ్మిది నుంచి ఏడు శాతానికి పడిపోయింది. చమురు దిగుమతి వల్ల ఎకానమీపై భారం పెరిగింది. అందుకే.. ప్రత్యామ్నాయ ఇంధన వనరులు అందుబాటులో తేవాల్సిన అవసరం ఉంది. ఈ సమయంలో సోలార్ ఎనర్జీ విషయంలో కేంద్ర తీరు సరికాదు. నదుల అనుసంధానంతో కరెంట్ ఉత్పత్తి పెంచే అవకాశం ఉంది. వంట గ్యాస్ ధరలు తగ్గించాలి. పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలి. ఉక్రెయిన్ రష్యా యుద్ధం వల్ల పామాయిల్ రెట్లు పెరిగాయి. కానీ వాటి ధరలు తగ్గించే



చర్యలు తీసుకోవాలి. తిరుమల తిరుపతిపై జీఎస్టీ రద్దు చేయాలి. హిందువుల మనోభావాలు కాపాడాలని ఎంపీ మార్గాని భరత్ కేంద్రాన్ని కోరారు. ధరల పెరుగుదలపై కేంద్రం కారణాలు మాత్రమే చెప్తోందని.. ఎవరిని ఆదుకోవడం లేదని వైఎస్సార్సీపీ ఎంపీ వంగా గీత తెలిపారు. ప్రజలు కూడా అదే సమస్యలతో బాధపడుతున్నారు. ధరల పెరుగుదలతో తీవ్ర కష్టాలపాలు అవుతున్నారు. మానవతా దృక్పథంతో ప్రజలను ప్రధాని ఆదుకోవాలి. ప్యాకేజీ ఫుడ్ పై జీఎస్టీ వేయడం దారుణం. కష్టాలు ఉన్నా.. ఏపీలో సీఎం వైఎస్ జగన్ అందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నారు. మేం గడప గడప కార్యక్రమం కింద ప్రజల వద్దకు వెళితే.. ధరల తగ్గించేలా పార్లమెంట్‌లో మాట్లాడాలని అడుగుతున్నారు అని ఎంపీ వంగా గీత పేర్కొన్నారు.

# ఉచిత హామీలతో తీవ్ర ఆర్థిక సమస్యలు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: ఎన్నికల వేళల్లో ఉచిత హామీలు ఇస్తున్న రాజకీయ పార్టీలు తీవ్ర ఆర్థిక సమస్యల్ని సృష్టిస్తున్నట్లు సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఉచిత హామీల అంశాన్ని పరిశీలించేందుకు అత్యున్నత స్థాయి బృందాన్ని ఏర్పాటు చేయాలని కోర్టు తెలిపింది. చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ కృష్ణ మురారి, హిమా కోహ్లీలతో కూడిన ధర్మాసనం ఇవాళ ఈ కేసును విచారించింది. నీతి ఆయోగ్, ఫైనాన్స్ కమిషన్, అధికార, విపక్ష పార్టీలు, ఆర్బీఐతో పాటు ఇతర సంస్థలతో అపెక్స్ బాడీని ఏర్పాటు చేసి, రాజకీయ పార్టీల ఉచిత హామీల నియంత్రణ గురించి నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పింది. ఉచితం ఎవరికి కావాలి, ఎవరు వాటిని వ్యతిరేకిస్తున్నారో తమ నిర్ణయాలను వెల్లడించాలన్నారు. ఆర్బీఐ, నీతి ఆయోగ్, విపక్ష పార్టీలు సమగ్రమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ధర్మాసనం అభిప్రాయపడింది. ఉచిత హామీల నియంత్రణపై రిపోర్ట్ తయారు చేసి ఇవ్వాలని, కేంద్రాన్ని, ఎన్నికల సంఘాన్ని కోర్టు కోరింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. రాజకీయ పార్టీల ఉచిత హామీలు ఆర్థిక విధ్వంసానికి దారి తీస్తోందన్నారు.



# సంపాదకీయం

గురువారం 04-08-2022

## భూ భ్రమణంలో కొత్త ట్రెండ్

భూమి మహా తొందరలో ఉంది, 24 గంటల్లోపు భ్రమణాన్ని పూర్తి చేస్తుంది: ఇప్పుడు ఎందుకు, ఏమి జరుగుతుంది? ఈ ఏడాది జూన్ 29న భూమి తన గుండ్రంగా తిరగడం 24 గంటల కంటే తక్కువ సమయంలో 1.59 మిల్లీసెకన్లలో పూర్తి చేసింది. భూమి తన అక్షం మీద 24 గంటల్లో తిరుగుతుంది, సూర్యుడితో తన సొంత దాగుడుమూతలు ఆడడం వల్ల మనకు పగలు రాత్రిని అంది స్తుంది. భూమి తన రోజులను పూర్తి చేయడంలో ఈ సంవత్సరం వేగంలో ఉన్నట్లు కనిపిస్తోంది, ఎందుకంటే జూన్ 29ని రికార్డ్ చేయ బడిన చరిత్రలో అతి తక్కువ రోజుగా సాధనాలు కనుగొన్నాయి.ఈ ఏడాది జూన్ 29న 24 గంటల కంటే తక్కువ వ్యవధిలో 1.59 మిల్లీసెకన్లలో భూమి తన భ్రమణం పూర్తి చేసి, భూమి భ్రమణం వేగం పుంజుకుంటుందన్న శాస్త్రవేత్తల ఊహాగానాలను ధృవీకరిస్తోంది. గ్రహం భ్రమణ వేగాన్ని అతి చిన్న వివరాలతో కొలవడానికి ఉపయోగించే పరమాణు గడియారం ద్వారా నిమిషం మార్పును శాస్త్రవేత్తలు కనుగొన్నారు. 2020లో సమయం, తేదీ ఆ సంవత్సరం జూలై 19న 24 గంటల కంటే తక్కువ సమయం 1.47 మిల్లీసెకన్లు అని నివేదించినప్పుడు ఇది గతం కంటే హెచ్చు తగ్గుల మార్పు. గత సంవత్సరం, 2020 కంటే తక్కువ రోజు పాక్షికంగా ఎక్కువ.భూమి భ్రమణం మహాసముద్రాలు, ఆటుపోట్లు, దాని లోపలి, బయటి పొరలలోని అలలు వాతావర ణంతో సహా ప్రకృతి ప్రధాన శక్తులచే ప్రభావితమవుతుంది, ఈ సమయంలో పర్యవసానంగా మార్పులకు గురవుతుంది. భూమి యొక్క భ్రమణవేగం తగ్గడానికి గల కారణాలను శాస్త్రవేత్తలు ఇంకా నిర్ధారించ నప్పటికీ, ఇది శాండ్లర్ చలనం కారణంగా చెప్పబడింది. నాసా ప్రకారం శాండ్లర్ వొబుల్, భూమి తన అక్షం మీద తిరుగుతున్నప్పుడు ప్రదర్శించే చలనం. 2000లో శాస్త్రవేత్తలు ఈ రహస్యాన్ని ఛేదించారు, శాండ్లర్ చల నానికి ప్రధాన కారణం సముద్రపు అడుగుభాగంలో హెచ్చుతగ్గుల ఒత్తిడి, ఉష్ణోగ్రత లవణీయత మార్పు లు, మహా సముద్రాల ప్రసరణలో గాలి ఆధారిత మార్పుల వల్ల ఏర్పడిందని చెప్పారు. శాండ్లర్ చంచ లంలో మూడింట రెండు వంతులు సముద్ర–దిగువ పీడన మార్పుల వల్ల సంభవిస్తే, మిగిలిన మూడింట ఒక వంతు వాతావరణ పీడనం లోని హెచ్చుతగ్గుల వల్ల వస్తుంది.ఒక శతాబ్దానికి పైగా సంకలనం చేయబడినప్పుడు ఈ నిమిషం మార్పు చూపే ప్రభావాలను శాస్త్రవేత్తలు ఇంకా పూర్తిగా అర్థం చేసుకోలేదు. గ్రహం వేగంగా తిరుగుతూ 24 గంటలలోపు రోజులను పూర్తి చేస్తే, అది ప్రతికూల లీపు సెకనును జోడించడానికి వారిని బలవంతం చేయగలదని వారు సూచిస్తున్నారు. అయినప్పటికీ, దీనిని జోడించడం వలన పరిష్కారాల కంటే ఎక్కువ సమస్యలు తలెత్తుతాయి, ముఖ్యంగా సమా చార ,సాంకేతిక ప్రపంచంలో. మెటా ప్రచురించిన ఒక బ్లాగ్ ప్రకారం, లీప్ సెకను జోడించడాన్ని వ్యతి రేకిస్తూ, గడియారం 00:00:00కి రీసెట్ చేయడానికి ముందు 23:59:59 నుండి 23:59:60కి కదులుతుంది ప్రతికూలతనుజోడించడం లీప్ సెకండ్ అంటే టైమ్ జంప్ అని అర్థం.ఇది,కాలం కదలిక మారినప్పు డు కంప్యూటర్ ప్రోగ్రామ్‌లనుక్రాష్‌చేస్తుంది, డేటా కూడా పాడవుతుంది. ఆసియా ఓషియానియా జియో సైన్సెస్ సొసైటీ వార్షిక సమావేశంలోభూమిభ్రమణంలోఈ కొత్త ట్రెండ్ గురించి మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## కేశినేని, గల్లాకు అడ్డుపడుతున్న స్థానికులు

గుంటూరు ఆగస్టు 3,రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. రాజకీయాల్లో తలపండిన కుటుంబాలు సయితం టైం బాగోలేకపోతే వాటిని వదిలేసుకోవాలి.. ఇప్పుడు గల్లా కుటుంబం పరిస్థితి కూడా అలాగే ఉంది. గల్లా అరుణ కుమారి తాను రాజకీయాలకు ఇక దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. ఆయన కుమారుడు గల్లా జయదేవ్ ప్రస్తుతం టీడీపీ గుంటూరు ఎంపీగా కొనసాగుతున్నారు. ఆయన కూడా వచ్చే ఎన్నికల్లో టీడీపీ టిక్కెట్ దక్కడం అనుమానంగానే కన్పిస్తుంది. దశాబ్దాల పాటు... గల్లా కుటుంబం రాజకీయాల్లో కొన్ని దశాబ్దాల పాటు చక్రం తిప్పింది. చిత్తూరు జిల్లాలో అయితే గల్లా అరుణ కుమారి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రిగా హవా చలాయించారు. కానీ వచ్చే ఎన్నికలలో గల్లా కుటుంబం రాజకీయాలకు దూరమయ్యే అవకాశాలున్నాయని సమాచారం. గల్లా కుటుంబానికి వ్యాపారాలున్నాయి. పారిశ్రామికవేత్తలుగా వారు రాణించారు. రాజకీయాల్లో అనేక విజయాలు సాధించినా రాష్ట్ర విభజన జరిగిన తర్వాత వారికి పెద్దగా కలిసి రాలేదనే చెప్పాలి. జయదేవ్ ఎంపీగా ఉన్నా.. 2014, 2019 ఎన్నికల్లో గుంటూరు పార్లమెంటుకు గల్లా జయదేవ్ గెలిచారు. అయితే ఆయన పెద్దగా నియోజకవర్గంలో పర్యటించరు. ప్రజలకు దూరంగా ఉంటారు. పార్టీ క్యాడర్ తో కూడా గల్లా జయదేవ్ కలివిడిగా ఉండరు. గడిచిన మూడేళ్ల కాలంలో అడపా దడపా తప్ప పెద్దగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్నది లేదు. విదేశీ పర్యటనలు, వ్యాపారాలను చూసుకోవడంతోనే ఆయన ఎక్కువ కాలం గడుపుతారన్న టాక్ వినపడుతుంది. లోక్‌సభ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే ఆయన ఢిల్లీలో కనపడతారు దీంతో పార్టీ హైకమాండ్ కు గల్లా జయదేవ్ కు మధ్య గ్యాప్ బాగా వచ్చిందంటున్నారు. తప్పించాలని.... దీంతో ఇటీవల గుంటూరు టీడీపీ నేతలు వచ్చే ఎన్నికల్లో గల్లా జయదేవ్ కు టిక్కెట్ ఇవ్వవద్దని చంద్రబాబును కోరినట్లు తెలిసింది. ఆ ప్రభావం తమపై పడుతుందని వారు అధినేత వద్ద ఆందోళన చెందినట్లు సమాచారం. చంద్రబాబు కూడా గల్లా జయదేవ్ పనితీరును అంచనా వేస్తున్నారు. రాజధాని అమరావతి విషయంలోనూ జయదేవ్ స్పందన అంతంత మాత్రంగానే ఉంది. కార్యకర్తల్లో అసంతృప్తి ఉంది. అయితే ఆర్ధికంగా బలమైన నేత కావడంతో వేరే చోట జయదేవ్ కు టిక్కెట్ ఇవ్వాలా? లేదా? అన్నది చంద్రబాబు ఆలోచిస్తున్నారని సమాచారం. గుంటూరు నుంచి మాత్రం గల్లా జయదేవ్ ను తప్పిస్తారన్నది మాత్రం వాస్తవం.

బెజవాడలోనూ అంతే

కేశినేని నాని రెండు దఫాలు టీడీపీ నుంచి విజయం సాధించారు. వరస విజయాలు వెనక ఆయన కన్నా పార్టీకున్న ఓటు బ్యాంకే కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే వ్యాపారాలన్నీ మూసివేసుకున్న తర్వాత కేశినేని నాని ఫక్తు రాజకీయ నేతగా మారారు గతంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు, గద్దె రామ్మోహన్ లాంటి వంటి వారు ఉన్నా కృష్ణా జిల్లాలో ఎలాంటి రాజకీయ ఇబ్బందులు తలెత్తలేదు. వారు అందరినీ కలుపుకుని పోయేవారు. కానీ కేశినేని నానిని దాదాపు ఎక్కువ మంది నేతలు వ్యతిరేకిస్తున్నారు. ఆయన వల్ల అనేక శాసనసభ నియోజకవర్గాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. గ్రూపులుగా తయారైంది.దీంతో చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో కేశినేని నానిని తప్పించాలని ఎప్పుడో నిర్ణయించుకున్నారు. అందుకు అనుగుణంగానే నానిని అసహనానికి గురయ్యేటట్లు చేశారు. పార్టీ నాయకత్వం అందులో సక్సెస్ అయిందనే చెప్పాలి. కేశినేని నాని స్వచ్ఛందంగా తప్పుకుంటే విజయవాడలో పార్లమెంటు అభ్యర్థులకు కొదవ లేదు. టీడీపీకి అనుకూలంగా ఉన్న అనేక మంది పారిశ్రామికవేత్తలు పోటీ పడతారు. గెలిచే సీటు కావడంతో సహజంగానే ముందుకు వస్తారు. అయితే ఈసారి ఎవరికీ ఇబ్బందిలేని నేతను ఎంపిక చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. పెద్దగా పార్లమెంటు నియోజకవర్గాన్ని పట్టించుకోక పోయినా పరవాలేదు కాని, ఎమ్మెల్యేలను ఇబ్బంది పెట్టే ఉండకూడదన్నది చంద్రబాబు ఆలోచన.

## నల్లపురెడ్డి ధైర్యం ఏంటీ...

నెల్లూరు, ఆగస్టు 3, ధికార పార్టీలో అసంతృప్తి అనేది సహజమే. కానీ దానిని తొలగించాల్సిన బాధ్యత పార్టీ హైకమాండ్ మీద ఉంది. ఒకటికి రెండు సార్లు అసంతృప్త నేతలను పిలిపించుకుని వారితో చర్చించాలి. అవసరమైతే వారిని బుజ్జగించాల్సి ఉంటుంది. మంత్రివర్గ విస్తరణ తర్వాత కొంత మంది నేతలు అసంతృప్తి వ్యక్తం చేసినా జగన్ టీం వారిని పిలిచి బుజ్జగించింది. బాలినేని శ్రీనివాసరెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలతో సజ్జల రామకృష్ణారెడ్డి బృందం చర్చలు జరిపింది. జగన్ కూడా వారితో భేటీ అవ్వడంతో కొంత శాంతించారు. కానీ బయటపడని నేతలు అనేక మంది ఉన్నారు. వారిలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఒకరు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వైసీపీలోకి వచ్చిన తొలి నేతగా చెప్పుకోవచ్చు. జగన్ వెంట నడిచారు. నెల్లూరు జిల్లాలో టీడీపీ నుంచి వచ్చిన తొలి నేత ఆయనే. అందుకే ఆయనను తొలుత పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చేశారు. అనంతరం ఆయన ఆ పదవి పట్ల అంత సీరియస్ గా లేరని తెలిసి ఆయనను తప్పించి కాకాణి గోవర్థన్ రెడ్డిని జగన్ నియమించారు. 2014లో కోవూరు వైసీపీ నుంచి పోటీ చేసిన నల్లపురెడ్డి ఓటమి పాలయ్యారు. జగన్ పార్టీ కూడా అధికారంలోకి రాలేదు. కానీ 2019 ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. వైసీపీ కూడా అధికారంలోకి వచ్చింది. తొలి మంత్రి వర్గంలోనే తనకు స్థానం దక్కుతుందని నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి భావించారు. సీనియర్ నేతగా. వైఎస్ కుటుంబానికి నమ్మకమైన నేతగా ముద్రపడిన తనకు మంత్రి పదవి ఎందుకు రాదన్న ధీమాతో ఉన్నారు. కానీ తొలి విడత జగన్ నల్లపురెడ్డికి ఝలక్ ఇచ్చారు. గౌతమ్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ కు ఇచ్చారు. రెండో విడత గ్యారంటీ అనుకున్నారు. కానీ ఈసారి కూడా జగన్ ఆయనకు మొండి చేయి చూపారు. దీంతో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తీవ్రంగా మనస్థాపానికి చెందినట్లు తెలుస్తోంది. రెండో విడత మంత్రి వర్గ విస్తరణ జరిగి నెలలు గడుస్తున్నా ఆయన దాని నుంచి బయటకు రావడం లేదు. ఆత్మకూరు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా అంతంత మాత్రమే.జగన్ ప్రభుత్వం గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకుంది. మంత్రుల నుంచి ఎమ్మెల్యేల వరకూ ఖచ్చితంగా ఈ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించింది. కానీ కోవూరులో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని అసలు ప్రారంభించలేదు. లైట్ తీసుకున్నారు. పార్టీ హైకమాండ్ ఆదేశాన్ని పక్కన పెట్టారు. కానీ జగన్ నుంచి పిలుపు లేదు. ఆయన ఎందుకు అసహనంగా ఉన్నారో తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. దీంతో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పార్టీ హైకమాండ్ పట్ల మరింత అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. ఆయన జగన్ ను కలుసుకునే ప్రయత్నమూ చేయడం లేదు. నెల్లూరు జిల్లాలో తన కుటుంబానికి ఉన్న పేరు ప్రతిష్టలను కూడా జగన్ పరిగణనలోకి తీసుకోవడం లేదన్న అసహనం ఆయనలో కనపడుతుంది. జగన్ ఆయనను దూరం చేసుకోదలచుకున్నారా? లేక ఆయనే దూరం కావడానికి సిద్ధపడుతున్నారా? అనేది తెలియాల్సి ఉంది.

## అఖిలమ్మకు ఇంటి పోరు



కర్నూలు ఆగస్టు 3, ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ మళ్లీ వార్తల్లో నిలిచారు. భూమా అఖిల ప్రియ, ఆమె సోదరి భూమా మౌనికపై వీరి సోదరుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే అందుకు ఆస్తి వివాదాలే కారణమని తెలుస్తోంది. గతంలో జిల్లా కోర్టులో తన అక్కలపై వేసిన కేసు నిలబడకపోవడంతో సోదరుడు జగన్ విఖ్యాత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం.తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మంచిరేవుల్లో సర్వే నెంబర్ 190, 192/ఏ, 192/బీలలో భూమా నాగిరెడ్డి భార్య భూమా శోభానాగిరెడ్డి పేరు మీద వెయ్యి గజాల స్థలం ఉంది. ఆమె 2014లో రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆ తర్వాత ఆమె భర్త భూమా నాగిరెడ్డి రెండు కోట్ల రూపాయిలకు ఆ స్థలం విక్రయించినట్లు తెలుస్తోంది. స్థలం విక్రయించే క్రమంలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో భూమా నాగిరెడ్డి, ఆయన ఇద్దరు కుమార్తెలు అఖిల ప్రియ, మౌనిక సంతకాలు చేయగా, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి వేలు ముద్ర వేసినట్లు సమాచారం. అయితే స్థలం విక్రయించిన సమయంలో తన వయస్సు 17 సంవత్సరాలని.. అప్పుడు తాను మైనర్ అని.. ఇది చెల్లదని.. తనకు ఆ స్థలంలో వాటా వస్తుందంటూ జగత్ విఖ్యాత రెడ్డి జిల్లా కోర్టును ఆశ్రయించాడు. ఆ క్రమంలో స్థలాన్ని కొనుగోలు చేసిన అయిదుగు వ్యక్తులతోపాటు తన ఇద్దరు అక్కలపై కోర్టులో కేసు వేశాడు. ఆ కోర్టు వీరి వాదనలు విని ఈ కేసును కొట్టేసింది. దీంతో జగన్ విఖ్యాత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించాడు.మరోవైపు భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డిలదీ సుధీర్ఘ రాజకీయం జీవితం.. తల్లి ఆకస్మిక మరణంతో రాజకీయాల్లోకి వచ్చిన భూమా అఖిల ప్రియ ఆ తర్వాత ఆళ్లగడ్డ నుంచి వైసీపీ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం తండ్రి నాగిరెడ్డితో కలిసి.. ఆమె తెలుగుదేశం పార్టీలో చేరారు. అంతలో ఆమె తండ్రి భూమా నాగిరెడ్డి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడంతో, అఖిల ప్రియకు చంద్రబాబు కేబినెట్‌లో పర్యాటక శాఖ మంత్రిగా చోటు కల్పించారు.అలా మంత్రి అయిన అఖిల ప్రియ.. ఆ తర్వాత.. అంటే 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా ఆళ్లగడ్డ నుంచి పోటీ చేసి ఆమె ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత అఖిల ప్రియ పలు వివాదాల్లో చిక్కుకున్నారు. తన తండ్రి నాగిరెడ్డి స్నేహితుడు ఏవీ సుబ్బారెడ్డిని హత్య చేయించడానికి సుపారీ ఇచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అలాగే హైదరాబాద్ నగరంలో ఓ స్థల వివాదంలో సీఎం కేసీఆర్ సమీప బంధువు కిడ్నాప్ చేయించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో ఆమె జైలుకు వెళ్లి, ఆ తర్వాత బెయిల్‌పై బయటకు వచ్చారు. ఆమె తాత ఎస్వీ సుబ్బారెడ్డి, మేనమామ ఎస్వీ మోహన్ రెడ్డి గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ప్రస్తుతం ఎస్వీ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లాలో రాజకీయంగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఇంత మంది ఉన్నా.. భూమా అఖిల ప్రియ ఫ్యామిలీలో.. ఇలాంటి వివాదాలు చుట్టుముట్టడం పట్ల భూమా వర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. మరోవైపు భూమా నాగిరెడ్డి, భూమా శోభ నాగిరెడ్డిల దంపతులు ఉన్నప్పుడు ఆ ఫ్యామిలీ ఎలా ఉంది... నేడు ఎలా ఉందని ఓ చర్చ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని జోరుగా నడుస్తోంది.

## అంతర్మధనంలో వైసీపీ శ్రేణులు

శ్రీకాకుళం, ఆగస్టు 3,వైసీపీ కార్యకర్తలు ఎమ్మెల్యేలపై గుర్రుగా ఉన్నారు. తమను పట్టించుకోవడం లేదన్న బాధలో చాలా మంది ఉన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం ప్రాణాలు తెగించి పోరాడిన కార్యకర్తలను సయితం ప్రస్తుత ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. అధినాయకత్వంతో తమ బాధ చెప్పుకునే పరిస్థితి లేదు. తాడేపల్లి కార్యాలయానికి వెళ్లే పరిస్థితి కూడా లేదు. కానీ మరో రెండు రోజుల్లో మంచి అవకాశం లభిస్తుంది. నియోజకవర్గం నుంచి యాభై మంది కార్యకర్తలతో వైసీపీ అధినేత జగన్ సమావేశం అవుతున్నారు. ఈ నెల 4వ తేదీ నుంచి సమావేశాలు జరగనున్నాయి. వారిలో ఎక్కువ మంది ఎమ్మెల్యేలను వ్యతిరేకించే వారుంటే స్థానిక ఎమ్మెల్యేలకు ఇబ్బంది తప్పదు. అయితే నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తల ఎంపిక ఎవరు చేస్తారన్న దానిపైనే ఇప్పుడు ఆసక్తి నెలకొంది. నియోజకవర్గాల్లో ముఖ్యమైన కార్యకర్తలు కొందరు ఎమ్మెల్యేలకు దూరంగా ఉన్నారు. వారిని సమావేశానికి పిలవకుంటే నియోజకవర్గంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులు జగన్ కు తెలియవు. అలాగని ఎమ్మెల్యేలను కాదని ఎవరు ఎంపిక చేస్తారన్నదే ఇప్పుడు సమస్య. కొన్ని నియోజకవర్గాల నుంచి ముఖ్య కార్యకర్తలను ఎంపిక చేయడానికి ఎమ్మెల్యేలను వ్యతిరేకిస్తున్న వారు సయితం ఇప్పుడు ప్రయత్నిస్తున్నారని తెలిసింది ప్రధానంగా పార్లమెంటు సభ్యులు కొందరు జోక్యం చేసుకుని తమ వర్గానికి చెందిన ముఖ్య కార్యకర్తలను జగన్ తో జరిగే సమావేశానికి ఎంపిక చేయాలని వత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. చాలా చోట్ల పార్లమెంటు సభ్యులకు, శాసనసభ్యులకు మధ్య పొసగడం లేదు. ఎంపీలు లేకుండానే కార్యక్రమాలను కూడా నిర్వహించే వారు కొందరైతే, ఎంపీలు తమ నిధులతో జరిపే కార్యక్రమాలకు ఎమ్మెల్యేలు కూడా దూరంగా ఉండటం చాలా చోట్ల చూస్తున్నాం. అయితే నియోజకవర్గాలలో నెలకొన్న వాస్తవ పరిస్థితులు జగన్ కు తెలుస్తాయా? లేదా? అన్నదే ఇప్పుడు పార్టీలో హాట్ టాపిక్. ఎమ్మెల్యేల కారణంగా నియోజకవర్గంలో తలెత్తుతున్న ఇబ్బందులను వివరిస్తే కొంత వరకైనా దిద్దుబాటు చేసుకోవడానికి అవకాశముందటుంది. అలాకాకుండా వచ్చే ఎన్నికలకు సిద్ధమవ్వాలని, రొమ్ము చించుకుని పనిచేయండి అని జగన్ చెప్పి పంపితే మాత్రం ఈ సమావేశాలు నిరుపయోగంగానే నిలిచిపోతాయి. పార్టీ ప్రస్తుతమున్న పరిస్థితిలో ఏమాత్రం మార్పు ఉండదని సీనియర్ నేతలు సయితం అభిప్రాయపడుతున్నారు.

## గుంటూరు, తిరుపతి మధ్య కొత్త రైళ్లు



గుంటూరు, ఆగస్టు 3, నంద్యాల? ఎర్రగుంట్ల మధ్య మరో రైలు పట్టాలెక్కబోతుంది. ఈనెల 18వ తేదీన గుంటూరు?తిరుపతి ఎక్స్‌ప్రెస్ (17261/17262) రాబోతుంది. ఇప్పటికే నంద్యాల? ఎర్రగుంట్ల రహదారిలో డెమో రైలు నడుస్తోంది. ప్రస్తుతం మరొకటి రాబోతుండటం.. నేరుగా తిరుపతికి వెళ్లే అవకాశం రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే కొత్తగా వస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలుకు నంద్యాల, బనగాపల్లి, ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, కమలాపురం, కడపలో మాత్రమే స్టాపింగ్ పెట్టారు. కొవెలకుంట్ల, జమ్మలమడుగులో స్టాపింగ్ లేకపోవడంతో ప్రజలు నిరుత్సాహపడుతున్నారు. ఇప్పటికే డెమో.. ధర్మవరం?విజయవాడ ఎక్స్‌ప్రెస్‌లు ఎర్రగుంట్ల?నంద్యాల మీదుగా నడుస్తున్నాయి. కరోనా కారణంగా నంద్యాల? ఎర్రగుంట్ల డెమో రైలు దాదాపు రెండు సంవత్సరాలుగా నిలిపివేశారు. గత నెల 16వతేదీ నుంచి తిరిగి డెమో పునఃప్రారంభమైంది. అదేవిధంగా ధర్మవరం? విజయవాడ రైలు కూడా ఉదయం ? రాత్రి పూట నడుస్తుంది. దీనికి అదనంగా రైల్వేశాఖ గుంటూరు?తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలును నడపాలని సంకల్పించింది. గతంలో పాత రైలు నంబర్ 67232/67231 స్థానంలో 17261/17262 నంబర్ గల రైలును నడిపేందుకు ఏర్పాట్లు పూర్తిచేసింది.కడప మీదుగా గుంటూరు?తిరుపతి మధ్య రాకపోకలు సాగించేందుకు డైలీ రైలును దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాటు చేసినట్లు కడప రైల్వేస్టేషన్ మేనేజర్ డి.నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుంటూరులో ఈనెల 18వ తేదీ ఈ రైలు (17261) ప్రతిరోజు సాయంత్రం 4.30 గంటలకు బయలుదేరి నరసరావుపేట, వినుకొండ, దొనకొండ, మార్కాపురంరోడ్డు, కంభం, గిద్దలూరు, నంద్యాల, బనగానపల్లె, ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, కమలాపురం మీదుగా కడపకు అర్ధరాత్రి 12.45 గంటలకు చేరుకుంటుంది. నందలూరు, రాజంపేట, కోడూరు, రేణిగుంట మీదుగా తిరుపతికి మరుసటిరోజు ఉదయం 4.25 గంటలకు చేరుతుందన్నారు. ఈనెల 19వ తేదీన సాయంత్రం 7.35 గంటలకు తిరుపతిలో బయలుదేరి కడపకు రాత్రి 9.55 గంటలకు చేరుకుంటుంది. ఇదేమార్గంలో మరుసటిరోజు ఉదయం 8.00 గంటలకు గుంటూరుకు చేరుతుందన్నారు. ఈ రైలులో ఏసీ త్రీ టైర్ ఒకటి, స్లీపర్ 10, జనరల్ బోగీలు 2, బ్రేక్‌వ్యాన్ రెండింటితో కలిపి మొత్తం 15 కోచ్‌లు ఉంటాయన్నారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 30 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ఇద్దరు అరెస్ట్



తిరుపతి రేణిగుంట మండలం కరకంబాడీ చైతన్య పురం సమీపంలో 30 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఎస్పీ మేడా సుందరరావు తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు డీఎస్పీ మురళీధర్ పర్యవేక్షణ లో కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ ఐ కృపానంద టీమ్ కూంబింగ్ కు వెళ్లారని తెలిపారు. బుధవారం ఉదయం కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలో రైల్వే ట్రాక్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించినట్లు తెలిపారు. అతన్ని పట్టుకుని, పరిసరాల్లో పరిశీలించగా సమీపంలో10 ఎర్రచందనం దుంగలు లభించాయి. అతనిని కరకంబాడీ కి చెందిన తిరుపతి సుబ్రమణ్యం (30)గా గుర్తించారు. అతన్ని విచారించగా తన బంధువు సతీష్ (25)తో కలసి స్మగ్లింగ్ చేయాలని భావించినట్లు తెలిపారు. సతీష్ ను పట్టుకుని విచారించగా చీకిగుట్ట వద్ద మరో 20 దుంగలు దాచి ఉంచినట్లు తెలిపారు. ఇద్దరిని అరెస్టు చేసి 30 దుంగలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన దుంగలు 777కిలోలు ఉన్నాయని, వీటి విలువ రూ.50 లక్షలు ఉండవచ్చునని తెలిపారు. కూంబింగ్ లో పాల్గొన్న సిబ్బందికి కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించారు. పరారీలో ఉన్న ఆరుగురు అరెస్ట్‌కోర్టులో నాన్ బెయిలబుల్ వారంట్ కలిగి గత ఐదేళ్లుగా పరారీలో ఉన్న ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఎస్పీ మేడా సుందరరావు తెలిపారు. ఇటీవల స్మగ్లర్లు తమిళనాడు నుంచి రావడం తగ్గిపోయారని, స్థానికులు ఎక్కువగా స్మగ్లింగ్ చేస్తున్నట్లు తమ పరిశీలనలో వెల్లాడయినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యేల గ్రాఫ్ పైనే బెంగంతా

విజయవాడ, ఆగస్టు 3, వైసీపీ ఎమ్మెల్యేలు జగన్ కు రిస్క్ పెంచుతున్నారా? ఉన్న ప్లస్ అని కూడా వారే పోగొడతారా? అంటే ప్రస్తుతం ఏపీలో జరుగుతున్న రాజకీయాలని బట్టి చూస్తే?అది కాస్త నిజమే అనిపిస్తుంది. వాస్తవానికి గత ఎన్నికల్లో పూర్తిగా జగన్ గాలి వల్లే?వైసీపీ తరుపున అంతమంది ఎమ్మెల్యేలు గెలవగలిగారు. అయితే అధికారంలోకి వచ్చాక ఆ ఎమ్మెల్యేలే జగన్ ఇమేజ్ ని తగ్గించుకుంటూ వస్తున్నట్లు కనిపిస్తున్నారు. సరైన పనితీరు కనబర్చకపోవడం?రాను రాను ఎమ్మెల్యేలకు ప్రజా మద్ధతు తగ్గిపోతుండటం వైసీపీకి మైనస్ అవుతుంది.వాస్తవానికి ఇప్పటికీ జనంలో జగన్ బలం తగ్గలేదు. కానీ ఎమ్మెల్యేలపై ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. వారి పనితీరుపై ఎక్కడకక్కడ ఫైర్ అవుతున్నారు. సమస్యలని పట్టించుకోకుండా ఉంటున్న ఎమ్మెల్యేలని ప్రజలే నిలదీసే ప్రయత్నం చేస్తున్నారు. గడప గడపకు వెళుతున్న వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రజలు చుక్కలు చూపిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఎమ్మెల్యేలు ప్రజల్లోకి ఎంత ఎక్కువ వెళితే?అంతగా ప్లస్ ఉంటుందని జగన్ నమ్ముతున్నారు.అందుకే ఇటీవల కూడా ఎమ్మెల్యేలు ఇంకా ఎక్కువగా ప్రజల్లో ఉండాలని అన్నారు. నిజానికి తన గ్రాఫ్ బాగుందని, కానీ కొందరు ఎమ్మెల్యేల గ్రాఫ్ బాగోలేదని, దాని వల్ల పార్టీకే మైనస్ అని, అందరి గ్రాఫ్ బాగుంటేనే?పార్టీ బాగుంటుందని, మళ్ళీ అధికారంలోకి రావడం సాధ్యమవుతుందని జగన్ చెబుతూనే ఉన్నారు. గతం కంటే ఈ సారి ఇంకా ఎక్కువ మెజారిటీతో అధికారంలోకి రావాలని జగన్ చూస్తున్నారు.కానీ అందుకు తగ్గట్టు ఎమ్మెల్యేల పనితీరు ఉండటం లేదు?జగన్ క్లాస్ తీసుకున్న సరే కొందరు ఎమ్మెల్యేల పనితీరులో పెద్దగా మార్పు వస్తున్నట్లు కనిపించడం లేదు?పూర్తి స్థాయిలో వారు ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారు. అలాగే ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫమవుతుండటంతో ప్రజలు, ఎమ్మెల్యేలపై తిరగబడే పరిస్తితి ఉంది. మొత్తానికైతే ఎమ్మెల్యేల వల్ల జగన్ రిస్క్ లో పడేలా ఉన్నారు..ఆ రిస్క్ ని ఎంత తగ్గించుకుంటే అంత మంచిది?లేదంటే ఉన్న పాజిటివ్ పోతుంది.

## కాపు కోసం నేతల తహతహ

కాకినాడ, ఆగస్టు 3, జగన్ వర్సెస్ చంద్రబాబు కదా మెయిన్?మరి జగన్ వర్సెస్ పవన్ ఏంటి? అసలు జగన్ ఇప్పటికే పైచేయి సాధించి ఉన్నారు?మరి అలాంటప్పుడు..మళ్ళీ కొత్త వార్ ఏంటి అని డౌట్ రావొచ్చు. రాష్ట్రంలో వాస్తవ పరిస్తితులని గమినిస్తే చంద్రబాబు వర్సెస్ జగన్ అన్నట్లే నడుస్తున్నాయి. టీడీపీ-వైసీపీల మధ్యే మెయిన్ ఫైట్ నడుస్తోంది. కానీ ఈ ఫైట్ లో పవన్ కల్యాణ్ కీలకం కానున్నారు?ఆయన వల్లే జగన్ కు రిస్క్ ఎక్కువ ఉంది?ఒకవేళ పవన్ గాని?బాబుతో కలిస్తే జగన్ కు గెలుపు అవకాశాలు తగ్గుతాయి. ఈ విషయం గతంలోనే రుజువైంది.ఎందుకంటే 2014లో టీడీపీకి పవన్ సపోర్ట్ చేయడం వల్ల వైసీపీకి బాగా నష్టం జరిగింది?తక్కువ ఓట్ల శాతంతో అధికారం కోల్పోవాల్సి వచ్చింది. ఇక 2019 ఎన్నికల్లో పవన్ సెపరేట్ గా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలిపోయి?టీడీపీకి డ్యామేజ్ జరగడం, వైసీపీకి బెనిఫిట్ జరగడం జరిగిపోయాయి. అంటే పవన్ గెలవలేరు గాని?గెలుపోటములని తారుమారు చేయగలరు.అయితే వచ్చే ఎన్నికల్లో పవన్ గాని?బాబుతో జట్టు కడితే జగన్ కు ఇబ్బంది. గత ఎన్నికల్లో వీరు కలిసి ఉంటే వైసీపీకి గట్టి పోటీ వచ్చేది?అయినా సరే జగన్ వేవ్ వల్ల వైసీపీకే అధికారం దక్కేది. కానీ ఈ సారి జగన్ వేవ్ తక్కువగా ఉంది..ఇలాంటి సమయంలో టీడీపే-జనసేన కలిసొస్తే వైసీపీకి గెలుపు కష్టం. అందుకే ఈ మధ్య జగన్ సైతం పవన్ ని గట్టిగానే టార్గెట్ చేస్తున్నారు. కాపు ఓటర్లు తమకు దూరం అవుతారనే అంశం జగన్ కు బాగా తెలిసింది?కాపులు పవన్ కు దగ్గరవుతున్నారని జగన్ మాటల్లోనే తెల్సింది..ఇటీవల జగన్ మాట్లాడుతూ..కాపు ఓట్లని గంపగుత్తగా చంద్రబాబుకు అమ్మేసేందుకు పవన్ రెడీ అయ్యారని మాట్లాడారు. అంటే ఇక్కడ అమ్మడం పక్కన పెడితే?కాపులు పవన్ వైపు ఉన్నారని తెలుస్తోంది. అందుకే పవన్ ని జగన్ టార్గెట్ చేశారు. ఒకవేళ పవన్ గాని టీడీపీ వైపుకు వెళితే..తన గెలుపు అవకాశాలు తగ్గుతాయని భావించి..కాపుల్లో బలం పెంచుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. మరి ఈ పోరులో ఎవరుపైచేయి సాధిస్తారో చూడాలి.

## ఆక్వారైతులకు విద్యుత్ రాయితీ

ఏలూరు, ఆగస్టు 3, ఆక్వాజోన్ పరిధిలో పదెకరాల్లోపు సాగుచేసే సన్న, చిన్నకారు ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీని వర్తింపజేసేందుకు చేపట్టిన సర్వే ఈ నెలాఖరుతో ముగియనుంది. అర్హతగల వారికి సెప్టెంబర్ 1 నుంచి విద్యుత్ రాయితీని వర్తింపజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తోంది. రాష్ట్రంలో 1.40 లక్షల ఎకరాల్లో ఉప్పునీటి, 3.89లక్షల ఎకరాల్లో మంచినీటి ఆక్వా సాగు జరుగుతోంది. వీటికి 63,343 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఈ?క్రాప్ బుకింగ్ ప్రకారం 1,35,842 మంది ఆక్వా రైతులుండగా, 2.5 ఎకరాల లోపు 95,277 మంది, 2.5 నుంచి ఐదెకరాల్లోపు 22,358 మంది, 5?10 ఎకరాల్లోపు 11,809 మంది, పదెకరాలకు పైబడి 6,398 మంది ఉన్నారు. కానీ, నాన్ ఆక్వాజోన్ పరిధిలో సాగుచేస్తున్న వారు సైతం విద్యుత్ రాయితీ ద్వారా లబ్ధిపొందుతున్నారు. అలాగే, కొన్నిచోట్ల కనెక్షన్ ఒకరి పేరిట ఉంటే, సాగు మరొకరు చేస్తున్నారు. తొలుత జోన్ పరిధిలో ఐదెకరాల్లోపు సన్న, చిన్నకారు ఆక్వా రైతులకు మాత్రమే విద్యుత్ రాయితీ వర్తింపజేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆ తర్వాత ఆ పరిమితిని పదెకరాలకు పెంచింది. అనంతరం ఆక్వాజోన్ పరిధిలో వాస్తవంగా సాగుచేసే పదెకరాల్లోపు రైతులను గుర్తించేందుకు విద్యుత్, రెవెన్యూ, మత్స్య శాఖలతో సర్వే చేపట్టింది. విద్యుత్ కనెక్షన్ ఎవరి పేరిట ఉంది? ఆ కనెక్షన్ పరిధిలో ఎంత విస్తీర్ణం ఉంది? ప్రతీనెలా ఎంత విద్యుత్ వినియోగమవుతోంది? ఆ చెరువుకు లైసెన్సు ఉందా.. లేదా? వంటి వివరాలను ఈ సర్వేలో సేకరించారు.మేలో చేపట్టిన ఈ సర్వే ఇప్పటికే 95 శాతం పూర్తికాగా.. మిగిలింది ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ తర్వాత జోన్, నాన్‌జోన్ పరిధిలో ఎంత విస్తీర్ణం ఉంది? వాటి పరిధిలో ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.. జోన్ వారీగా ఎంతమంది ఆక్వా రైతులు ఉన్నారో గుర్తించి ఆ జాబితాలను ఆయా డిస్కంలకు పంపిస్తారు. ప్రభుత్వాదేశాల మేరకు జోన్ పరిధిలోకి వచ్చే పదెకరాల్లోపు ఆక్వా రైతులకు సెప్టెంబర్ 1 నుంచి విద్యుత్ రాయితీని వర్తింపజేసేలా ఏర్పాట్లుచేస్తున్నారు.

## లారీ ఢీకొని దంపతులు మృతి

భీమవరం పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం - ఉండి రహదారిలో ప్రమాదం జరిగింది. ముందు వెళుతున్న. బైక్ ను ఐషర్ లారీ ఢీకొంది. ఘటనలో ఇద్దరు మృతి చెందారు. సంఘటనా స్థలంలోనే చింతా పంతులు (43) మృతి చెందగా. ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భార్య వరలక్ష్మి (38) మరణించింది. వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామానికి చెందిన దంపతులు బైక్ పై ఆకివీడు నుండి స్వగ్రామం వెళుతుండగా ప్రమాదం జరిగింది. వారితో వున్న రెండేళ్ల బాలుడికి స్వల్ప గాయాలయ్యాయి.

# బద్వేలు అసెంబ్లీ స్థానాన్ని గెలిచి చంద్రబాబు లోకేష్ లకు కానుకగా ఇస్తాం

**బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం బలంగా ఉంది**
**తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొంకుల రాంబాబు**

బద్వేలు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేలు స్థానాన్ని గెలిచి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లకు కానుకగా ఇస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొంకులరాంబాబు ధీమా వ్యక్తం చేశారు. ఈసారి బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదని ఆయన పూర్తి నమ్మకాన్ని కనపరిచారు. 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి కాయంవైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారు.ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. గతంలో జరిగిన ఎన్నికలు వేరు జరగబోయే ఎన్నికలు వేరు అని ఆయన తెలిపారు. వైకాపా మూడు సంవత్సరాల పాలనపై ప్రజలు అన్ని విధాలుగా విసుగెత్తి పోయారని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలనుముఖ్యమంత్రి అన్ని విధాల బురిడి కొట్టించినట్లు రాంబాబు ఆరోపించారు. సంక్షేమ పథకాలు కేవలం కొద్ది మందికి మాత్రమే అందుతున్నాయి తప్ప అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందడంలేదని ఆయన ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లు మూసి వేయించి పేదల ఉసురు పోసుకున్నట్లు ఆరోపించారు. నిరుద్యోగులకు బృతి విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి గండి కొట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేదని చెప్పారు. కుల మతాలకతీతంగా ప్రతి పండగకు ఉచితంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేసే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత మూడేళ్లలో ఏ ఒక్కరికి ఈ పథకాలు ఎత్తివేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రైతులను జగన్ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తామని జగన్మోహన్ రెడ్డి పదే పదే చెప్పడం రైతుల ఆగ్రహానికి కారణమైందన్నారు. పేరుకే రైతుల సంక్షేమం అని చెబుతున్న ముఖ్యమంత్రి రైతులపై ఏమాత్రం శ్రద్ధ కన పరచడం లేదని అరోపించారు. తెలుగుదేశం పార్టీ హయాములో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉండే వారిని కక్షలు కార్పన్యాలు ప్రజల మధ్య ఉండేవి కావన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతిపక్ష నేతలపై అనేక కేసులు బనాయించి వారిని జైలు పాలు చేయడమే గాక మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో చదువుకుంటున్న బాలికలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కళాశాలలకు వెళ్లిన బాలికలు నడిరోడ్డుపై దారుణ హత్యలకు గురవుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఆయన ఉదాహరించారు. నేరాలు అరికట్టే విషయంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు రాంబాబు ఆరోపించారు. సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయినట్లు ఆయన ఆరోపించారు .అనేక విషయాలలో ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనపై విసిగించింది ఉన్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో తాము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు ఈ విషయాలన్నీ బయటికి వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఓట్లు వారి చేతికి వస్తే వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీలోని 35 వార్డులలో తెలుగుదేశం పార్టీ ఎంతో బలంగా ఉందని పేర్కొన్నారు. అన్ని వార్డులలో పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వారి మనోభావాలు తెలుసుకున్నట్లు తెలిపారు. బద్వేలు మున్సిపాలిటీలో దాదాపు 53 వేల మంది ఓటర్లు ఉన్నారు 64 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఓటర్లలో దాదాపు 70 శాతం మంది తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. ఒక విధంగా చూసుకుంటే బద్వేల్ పట్టణం మొదటినుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది. కొన్ని తప్పిదాల వల్ల ఓటర్లు తెలుగుదేశం పార్టీపై అభిమానం ఉన్నప్పటికీ అటు ఇటు వెళ్లారు. కానీ ఇప్పుడు పట్టణంలో పూర్తిగా పూర్వ పరిస్థితులు తెలుగుదేశం పార్టీకి వచ్చాయి. ఆ పార్టీకి పెద్ద ప్లస్ గా మారింది ఒక ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు. ఇదే విషయాన్ని ఆయన గుర్తు చేశారు ఈసారి జరిగే ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదని ఆయన పూర్తి ధీమా కనపరిచారు.

# గనన్న తోడు ద్వారా 16,369 మందికి లబ్ధి

**- చిరు వ్యాపారులకు రూ. 10 వేలు చొప్పున వడ్డీలేని రుణాలు**
**- కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా**
**- పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచన**

కాకినాడ జగనన్న తోడు పథకం ద్వారా అయిదో విడతలో కాకినాడ జిల్లాలో మొత్తం 16,369 మంది లబ్ధిదారులకు రూ. 16.36 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న తోడు పథకం కింద అయిదో విడతలో చిరు వ్యాపారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారికి బ్యాంకుల ద్వారా రూ.10 వేలు చొప్పున వడ్డీలేని రుణాలను బటన్ నొక్కి అందించే కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరం నుంచి కలెక్టర్ కృతికా శుక్లా, జెడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, కాకినాడ నగరపాలక సంస్థ మేయర్ సుంకర శివ ప్రసన్న, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, డీఆర్‌డీఏ, మెప్మా అధికారులు, లబ్ధిదారులు హాజరయ్యారు. కార్యక్రమంలో జగనన్న తోడు కింద ఇప్పటికే లబ్ధిపొంది విజయవంతంగా చిరువ్యాపారాలు నిర్వహిస్తున్న వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ముఖ్యమంత్రి బటన్‌నొక్కి వడ్డీలేని రుణాలను, వడ్డీ రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి లబ్ధిదారులకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల లబ్ధిదారులకు మెగా చెక్‌లు అందజేశారు.

# దుర్గంధాల నుండి ప్రజలను కాపాడండి

కడప మనిషి ఆయుష్కాలం 60 లేదా 70 సంవత్సరాలు, సరోజినీ నగర్, రాజీవ్ గృహకల్ప, టిక్కొ ఇల్ల, పరిసరాల ప్రాంతంలో జీవించే ప్రజలకు మాత్రం 45, 50 సం బ్రతుకుట మహా కష్టమని, రాయలసీమ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,తస్లిమ్, లక్ష్మి దేవి లు అభిప్రాయపడ్డారు. బుధవారం టిక్కొ ఇళ్లను పరిశీలించడానికి వెళ్లిన వారికి, ముక్కుపుటాలు అదిరేలా దుర్గంధం వెదజల్లుతూ ఉన్నాయని, ఈ పరిసరాల్లో ఉన్న వారు క్యాన్సర్ జయించడం అతియో శక్తేనని వారన్నారు,చుట్టుప్రక్కల ఫ్యాక్టరీలు అధికంగా ఉండటం చేత, వాటి నుండి వెలువడే వెర్ధాలు, రోడ్లపైన ప్రవహిస్తున్నాయని, నడవడానికి సాధ్యం కాని రీతిలో ,(పెద్ద పెద్ద గుంతలలోవాహనాలు సైతం సర్కస్ లలో బండ్లు తోలే వారు మాత్రమే తొలగలరు) ఆ వ్యర్థాల మురుగు పారుతుందని, వెర్ధాలు రోడ్లపై మనుషులకు ఇబ్బంది పెట్టే విధంగా కాకుండా, కెనాల్ ద్వారా ఊరి బయటకు మళ్ళించాలని వారు కోరారు. రాజీవ్ గృహకల్ప, టిక్కొ గృహాలలో ప్రజలు నివాసం ఉండటానికి ముందుకు రాకపోవడనికి గల కారణం, అసౌకర్యంగా ఉండటం, భరించలేని దుర్వాసన తోనే ప్రజలు వాటేకు దూరంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఆయా ప్రాంతాలలో పర్యటించి, సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో చిన్నోడు పాల్గొన్నారు.

# సాగునీరు కరువాయే

కాకినాడ కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి.మల్లవరం పంచాయతీ శివారు గ్రాంటు గ్రామంలో వరి పంటకు సాగు నీరు అందక ఉప్పు నీరు తోడుతున్న పరిస్థితి నెలకొంది. సుమారు 500 యకరాలకు సంబంధించిన సాగు మరియు త్రాగు నీరు సంబంధించిన పంటకాలువ పూర్తిగా తూటు మరియు నాచుతో మూసుకుని పోవడం తో పత్తిగొంది డ్యామ్ నుంచి గ్రాంటు గ్రామానికి చుక్కనీరు రానిపరిస్థితి , మొన్న కురిసిన భరీ వర్షాలు, వరదలు వలన ఆకుమడులు పోయిన సంగతి అందరికీ తెలిసిందే, రెండవసారి వేసుకున్న ఆకుమడులు కు సాగునీరు అందక ఈరోజు సుమారు 75 మంది రైతులు శ్రమదానం తో పంటబోది శుభ్రం చేసుకుంటున్నారు, ఈలోపు వేసిన నారుమడులు కు ఎండలు తీవ్రంగా వుండడంతో పంట కాలువలో పోటుకు ఎక్కిన సెలనీటి రెండు, మూడు శాతం వున్న ఉప్పు నీరు తోడుకుంటున్నామని రైతులు పితాని సత్తిబాబు, దంతులూరి వర్మ, సూరంపూడి సూరిబాబు, రాయుడు సింహాచలం తెలియజేశారు, ఈ సందర్భంగా పంటకాలువ ను పరిశీలించిన ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు ధూళిపూడి వెంకటరమణ(బాబి) మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రైతులు ను ఆదుకోవాలని , ఇంజన్లు సహాయం తో నీరు తోడుకుంటున్న రైతులకు ఉచితంగా ఆయిల్ ఇవ్వాలని , అధిక వర్షాలు కారణంగా పాడైపోయిన ఆకుమడులు కు ఖర్చులు కింద యకరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు , ఈ కార్యక్రమంలో రైతులు సీతారామరాజు, రాయుడు వీర్రాజు, బాదం సత్యనారాయణ, అర్జునరావు , పిల్లిశ్రీనివాస్, కావూరి వెంకన్న , కాద సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ పాదయాత్రకు సిద్ధం



న్యూఢిల్లీ, ఆగస్టు 3, (న్యూస్ పల్స్)దేశంలో విపక్షాలన్నీ బీజేపీని గద్దె దింపాలన్న సంకల్పంతో ఉన్నాయి. బీజేపీయేతర పార్టీల పాలన లో ఉన్న రాష్ట్రాల్లో పాలన అస్తవ్యస్థం చేసేలా కేంద్రం వ్యవహరిస్తోందనీ, బీజేపీయేతర రాష్ట్రాల పాలనలో ఉన్న రాష్ట్రాలలో పరిస్థితులను దుర్భరం చేస్తోందని, అక్కడి అధికారంలోని పార్టీల్లో విభేదాలు సృష్టించి అధికారం చేజిక్కించుకోవాలన్న తపన తప్ప అసలు ప్రజాసమస్యల్నే పట్టించుకోవడం లేదని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.అందుకు ఉదాహరణగా మహారాష్ట్ర పరిణామాలను చూపుతున్నాయి. అలాగే మనీ లాం డరింగ్ కేసులో కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీని ఈడీ విచారణ వెనుక కూడా బీజేపీ నాయకుల ప్రేరణ ఉందని విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అనారోగ్యంతో బాధ పడుతూన్న కాంగ్రెస్ అధినేత్రిని విచారణ పేరిట ఈడీ కార్యాలయానికి పిలిపించుకుని రోజుల తరబడి ప్రశ్నించడం దారుణమని దుమ్మెత్తి పోస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీని దీటుగా ఎదుర్కొనాలంటే బీజేపీయేతర పార్టీలన్నీ ఏకతాటిమీదకు రావాల్సిన అవసరాన్ని విపక్షాలు గుర్తించాయి. సోనియా గాంధీ విచారణను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనల్లో బీజేపీయేతర పక్షాలన్నీ కలిసి రావడం ఇందులో బాగమేనని పరిశీలకులు విశ్లేషిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో విపక్షాలను పార్టీ బలోపేతం లక్ష్యంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సుదీర్ఘ పాద యాత్రకు నిర్ణయించుకున్నారు.

## పిడుగుపాటుకు గిరిజనుడు, 50 పశువులు మృతి

మన్యం పెదబయలు మండలంలోని ఇంజరి పంచాయతీ పరిధి జమాదంగి గ్రామ అటవీ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షాల కారణంగా భారీ పిడుగు పడింది. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు పిడుగు పాటుకు జమాదంగి గ్రామానికి చెందిన 50 పశువులు 20 మేకలు మృత్యువాత పడ్డాయన్నారు.పశువుల కాపరి సన్నీ తీవ్ర గాయాలతో బాధపడుతూ.. మృతి చెందాడు.ఒకేసారి గిరిజన కుటుంబాల్లో ఇంత భారీ నష్టం జరగడంతో గిరిజనులు కన్నీరుమున్నీరు అవుతూ..ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ఆవేదన చెందుతున్నారు.

## సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల అర్ధరాత్రి ఆందోళన

అనంతపురం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అనంతపురం సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థులు అర్ధరాత్రి ఆందోళనకు దిగారు. కొందరు ఏకంగా నిరాహార దీక్ష చేపట్టారు. 2019లో సెంట్రల్ యూనివర్సిటీని జేఎనటీయూ క్యాంపస్‌లో ఏర్పాటు చేశారు. కానీ విద్యార్థులకు తగిన వసతులు కల్పించలేదు. దీనిపై గతంలో వారాల తరబడి నిరసన తెలిపారు. దీంతో తరగతుల నిర్వహణ, వసతికోసం ఈ ఏడాది ఏప్రిల్‌లో రాచానపల్లి సమీపంలోని సీఆర్ఐటీ క్యాంప్‌సకు వర్సిటీని మార్చారు. కానీ సమస్యలు అలాగే ఉండిపోయాయి. మౌలిక వసతులు, ఫ్యాకల్టీ, ఆనలైన పరీక్షలు, రోడ్లు, స్ట్రీట్ లైట్లు.. తదితర సమస్యలను పరిష్కరించకపోగా.. వారంలోపు ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఎన్నికలు నిర్వహించడంలేదని, స్టూడెంట్ కల్చరల్ ఫండ్, స్కాలర్‌షిప్ ఇవ్వడంలేదని అంటున్నారు. హాస్టల్ నిర్వహణను థర్డ్‌పార్టీకి అప్పగించినా, భోజనం సరిగాలేదని వాపోయారు. ల్యాబ్‌లో కంప్యూటర్స్ లేవని, ఇలా అనేక రకాలుగా సమస్యల మధ్య ఎలా చదువుకోవాలని ప్రశ్నించారు. బీఎస్సీ ఆనర్స్ ఎకనామిక్స్, బీఏ ఆనర్స్ పొలిటికల్ సైన్స, ఎంఏ పొలిటికల్ సైన్స, ఎంఎస్సీ ఎకనామిక్స్, ఎంటెక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స, ఎంఎస్సీ అఫిలియేట్ సైకాలజీ, ఎంఎస్సీ మాథ్స్, ఇంగ్లిష్ వంటి 11 కోర్సులలో 500 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఇంత మంది ఇబ్బంది పడుతుంటే వీసీ స్పందించడంలేదని విద్యార్థులు మండిపడ్డారు. సమస్యలను పరిష్కరించేంతవరకు నిరాహార దీక్ష విరమించేదిలేదని విద్యార్థులు హెచ్చరించారు.

## బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభం

బస్వాపూర్ బుధవారం రెండవ రోజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభం అయింది. రెండవ రోజు పాదయాత్రలో భాగంగా బస్వాపూర్, ఇంద్రమ్మ కాలనీ, భువనగరి పట్టణంలోని హుస్నాబాద్, అంబేద్కర్ విగ్రహం, బస్టాండ్, ప్రిన్స్ కార్నర్ కేఫ్, రామ్ మందిర్, హైదరాబాద్ చౌరస్తా మీదుగా టీచర్స్ కాలనీ వరకు పాదయాత్ర కొనసాగించనున్నారు. బస్వాపూర్ గ్రామంలో బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులతో కలిసి అయన రచ్చ బండ నిర్వహించారు.

## కాశీ పట్నం మండలం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న ప్రజలు

**-5వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు**

మంథని పెద్దపల్లి జిల్లా మంథని మండలం లోని గుంజపడుగు గ్రామాన్ని కాశిపట్నం మండలంగా ప్రకటించాలని డిమాండ్ తో ప్రజలు ఉద్యమాన్ని ఉదృతం చేస్తున్నారు. జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 5వ రోజుకు చేరుకున్నాయి. గుంజపడు బస్ స్టాండ్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు పలు గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు తమ మద్దతు తెలియ చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఈరోజు తో 5వ రోజు రిలే నిరాహార దిక్ష చేపట్టడం జరిగిందని, గుంజపడుగు ను మండలం చేస్తే చుట్టూ పక్కల గ్రామాల వారికి అనువుగా ఉంటుందని, పరిపాలన మరింత సులభంగా ఉంటుందని, ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు. గుంజ పడును మండలం చేయాలని ఇది వరకే జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోరుకంటి చందర్ లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వాళ్ళు కూడా ఉన్నతధికారులకు, ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకు కూడా లేఖ రాయడం జరిగిందని త్వరలో అసెంబ్లీ సమావేశం ఉంటుంది కనుక తప్పకుండ మండలం కోసం చర్చ జరుగుతుందనే ఆశా భావం వ్యక్తం చేశారు. తప్పకుండ గుంజ పడుగు మండలం అవుతుందని దయచేసి అందరు కలిసి ఉద్యమం లో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంట రాజుఎంపీటీసీ. ఉదరి లక్ష్మి - లచ్చయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఉదరి శంకర్,మాజీ సర్పంచ్ కండె రమేష్,మాజీ సర్పంచ్ ఉదరి ఓదెలు, వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెండెం రాజేష్, జెఏసీ కమిటీ సభ్యులు రేగళ్ల రాము, కాశిపేట సంతోష్, ఆకుల బానేష్,ఆకుల కమలాకర్, ఐలి తిరుపతిఉదరి తిరుపతి,అరెల్లి కృష్ణ, దుస్సా సారయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి దర్శనానికి ప్రముఖులు

తిరుమలతిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో తడో పులివెందుల ఇంచార్జ్ బిటెక్ రవి, టిడిపి కడప జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి., టిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎం ఎస్ ప్రభాకర్ రావులు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల కడప టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....వైసీపీ నాయకుల ఆదాయం పెరుగుతుంటే... రాష్ట్రం అప్పుల్లో కురుకుపోతుందని ఆరోపించారు. వైసీపీ గవర్నమెంట్ ను గద్దె దింపి టీడీపీ పార్టీకి అధికారంలోకి రావాలని కోరుకున్నట్లు తెలిపారు. కడప పార్లమెంట్ స్థానంలో నన్ను., పులివెందుల స్థలనంలో బి టెక్ రవిని గెలిపించాలి కోరుకున్నానని...అప్పులు చేయకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా సీఎం జగన్ కు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకునట్లు వెల్లడించారు. అనంతరం బిటెక్ రవి మాట్లాడుతూ....పులివెందుల అభ్యర్థిగా నన్ను., పార్లమెంట్ అభ్యార్థిగా శ్రీనివాస్ రెడ్డిని చంద్రబాబు ప్రకటించారని చెప్పారు.శ్రీవారి ఆశీస్సులు తీసుకోని ప్రచారం ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి జగన్ తన ఆదాయాన్ని పెంచుకుంటున్నాడని....ఇకనైనా సీఎం జగన్ కు మంచి మనస్సు ఇచ్చి.... రాష్ట్రంకు ఆదాయం వచ్చేలా చేయాలనీ స్వామి వారిని ప్రార్థించానన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి. సిపిఐ.



డోన్ ఆగస్ట్ 3 ఆగస్ట్ ఈనెల 26 నుండి 28 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజనేయులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక నక్కి రామన్న భవనంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర మహాసభలో చర్చించి, ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి పూర్తిస్థాయిలో కుంటు పడింది అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి మధ్య సంతుల్యత లోపించిందన్నారు. రాష్ట్రం పూర్తిగా అప్పుల మయం అయిందన్నారు. కొత్త పరిశ్రమలు లేవు నిరుద్యోగుల ఆశలు అడి ఆశలు అయ్యాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విడిచారని మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ వూసే లేదన్నారు. మూడు రాజధానుల పేరుతో అమరావతి రాజధాని నిర్మాణం కుంటుపడిందని, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ద్వారా ఉ ద్యోగాలిస్తానని యువతను నట్టేట ముంచారు, పన్నుల పేరుతో విద్యుత్, ఆర్టీసీ, ఆస్తి, నీటి పన్నులు వేస్తూ ప్రజలపై భారాన్ని మోపుతున్నాడన్నారు. ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్.రంగనాయుడు, సహాయ కార్యదర్శిగా బాబా ఫక్రుద్దీన్ తోపాటు 12 మంది కార్యవర్గ సభ్యులు, 47 మంది కౌన్సిల్ సభ్యులు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు జిల్లా మహాసభల తీర్మానాలను ప్రవేశపెట్టాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు ప్రాంతమైన డోన్ నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులు నింపాలి, రైతాంగాన్ని ఆదుకోవాలి, వేదవతి నదిని డోన్ నియోజకవర్గం లో ఉన్న చెరువులకు అనుసంధానం చేయాలి, డోన్ పట్టణంలో రుద్రాక్ష గుట్ట నందు పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి, జిల్లాలో రైతుల నుండి పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ ఆపాలి పాణ్యం మండలం పిన్నాపురం గ్రామంలో 6వేల ఎకరాలు భూమిలో గ్రీన్కో సంస్థ వారు భూమిని తీసుకొని సంస్థ నుండి ఎకరాకు 25 లక్షల పరిహారం తక్షణమే చెల్లించాలి. కొలిమిగుండ్ల మండలంలో రైతుల నుండి బలవంతంగా భూ సేకరణ చేస్తున్న రాంకో సిమెంట్ యజమాన్యం లీజును రద్దు చేయాలి. జిల్లాలో పరిశ్రమల్లో స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం వెంటనే చేపట్టాలి. జిల్లాలో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో స్మశాన వాటికలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించాలి, వాటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల మూసివేసే జీవో నెంబర్ 117 ను రద్దు చేసి, ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలి, కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికులను తొలగించే నిర్ణయాన్ని విరమించుకోవాలి. కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలలో 107 కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి. నంద్యాల పట్టణంలో అండర్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టి కుందునది వెంట ఫ్రెండ్ వాల్ నిర్మాణం వెంటనే ప్రారంభించాలి. నంద్యాల జిల్లా కేంద్రంగా చేసుకొని నకిలీ విత్తనాలు సరఫరా చేస్తూ రైతులను మోసం చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి, వారిపై పిడిఎఫ్ నమోదు చేయాలి, నందికొట్కూరు ప్రాంతంలో ఉన్న తంగడంచే పోరం భూముల్లో విత్తన అభివృద్ధి సంస్థ ద్వారా విత్తనాలు సరఫరా చేయాలి, దానికి నిధులు కేటాయించాలి.

# ముస్లింల ద్రోహి జగన్మోహన్ రెడ్డి



## సీఎం పదవికి రాజీనామా చేయాలి
## తెలుగుదేశం పార్టీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్

నంద్యాల:: తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నందికొట్కూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ముసలిమడుగు గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈనెల 7 తేదీన జరగబోయే సన్మాన కార్యక్రమమునకు ముసలిమడుగు గ్రామం కు రావాలని ముసలమడుగు గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ను ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఇచ్చే 50,000 కాకుండా వైసీపీ ప్రభుత్వం వస్తే లక్ష రూపాయలు ఇస్తానని ఎన్నికల కు ముందు జగన్ రెడ్డి ముస్లింలకు ప్రలోభ పెట్టి ఓట్లు వేయించుకుని తీరా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దుల్హాన్ స్కీం ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు అనడం సిగ్గు చేయడని మౌలానా ముస్తాక్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ముస్లిం ల పట్ల వివక్ష చూపిస్తుందని తెలిపారు. ఎంత సేపు జగన్ రెడ్డి కి కూల్చే పనులే తప్ప అభివృద్ధి చెయ్యాలనే ఆలోచనే లేదని ఎద్దేవా చేశారు. గత టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మైనార్టీ ప్రజలకు పెళ్లి కానుక కోసం దులహాన్ పథకం 50 రూపాయలు ఇవ్వడం జరిగింది కానీ జగన్ మోహన్ రెడ్డి నేను అధికారం వస్తేనే 50000 ఉండేది లక్ష రూపాయలు దులహాన్ పథకం ఇస్తానని చెప్పి రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనారిటీ ప్రజలకు మోసం చేశారని వారు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపణ చేశారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం గడపగడపకు వస్తున్న ఎమ్మెల్యేలకు మంత్రులకు కు రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనార్టీ ప్రజలు నిలదీయాలని మౌలానా ముస్తాక్ అహ్మద్ గారు తెలిపారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు గద్దె దింపుతారు అని తెలిపారు. రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం వస్తాదని వారు తెలిపారు

# చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం జగనన్న తోడు



## 5వ విడత కింద జిల్లాలోని 18,661 మంది లబ్ధిదారులకు
## రూ.18.66 కోట్లు బ్యాంకు ఖాతాలకు జమ
## -:కర్నూలు జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు

కర్నూలు , ఆగస్టు 03 -:×చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం గా ఉన్న జగనన్న తోడు పథకం 5వ విడత లో జిల్లాలోని 18,661 మంది లబ్ధిదారులకు రూ.18.66 కోట్లు వారి బ్యాంకు ఖాతాలకు జమ అయిందని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు పేర్కొన్నారు..బుధవారం జగనన్న తోడు పథకం ఐదో విడతలో చిరు వ్యాపారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారికి కొత్తగా బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాన్ని అందించడం తో పాటు, గత ఆరు నెలలకు సంబంధించిన వడ్డీ రీఇంబర్స్మెంట్ ను తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశారు.కర్నూలు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి,కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్, నగర మేయర్ బి.వై.రామయ్య,లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న తోడు పథకం 5వ విడత లో గ్రామీణ ప్రాంతాల్లో 10353 మంది, పట్టణ ప్రాంతంలో 8308 మంది మొత్తం 18,661 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి పది వేలు చొప్పున రూ.18.66 కోట్లు లబ్ధిదారులకు జమ చేయడం జరిగిందన్నారు. జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది, సకాలంలో చెల్లించిన 35989 మందికి రూ.69.96 లక్షలు వడ్డీ రీఇంబర్స్మెంట్ కింద లబ్ధిదారుల ఖాతాల్లోకి పు జమ అయిందన్నారు.. చిరు వ్యాపారులు వడ్డీల ఊబి లో చిక్కుకోకుండా తోడుగా నిలబడేందుకు జగనన్న తోడు పథకాన్ని అమలు చేస్తోందన్నారు. జిల్లాలో జగనన్న తోడు పథకం కింద ఇప్పటివరకు 5 విడతలు కలిపి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని 72 వేల 490 మందికి రూ. 72.49 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించిందని కలెక్టర్ వివరించారు..ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హఫీజ్ ఖాన్, డా.సుధాకర్, నగర మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ పాదయాత్రలో చిరు వ్యాపారులు పడుతున్న కష్టాలను గమనించిన ముఖ్యమంత్రి జగనన్న తోడు పథకాన్ని అమలు చేసి వారికి అండగా నిలిచారన్నారు . చిరు వ్యాపారులు, ఫుట్ పాత్ ల మీద, వీధుల్లో తోపుడుబండ్ల మీద వస్తువులు, కూరగాయలు అమ్ముకునే వారికి, చేనేత, సాంప్రదాయ చేతివృత్తుల కళాకారులకు ఈ పథకం ఎంతగానో ఉ పయోగపడుతుందని తెలిపారు..మీ మేలు ఎన్నటికీ మరచిపోలేమన్నారాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడిన లబ్దిదారు మాధవినా పేరు మాధవి, పెద్దపాడు గ్రామం కల్లూరు మండలం.. జగనన్న తోడు పథకం తీసుకోకముందు నేను ఇంటి దగ్గర కూరగాయల గంప పెట్టుకుని అమ్ముకునేదాన్ని.. వడ్డి వ్యాపారస్తుల దగ్గర 10 వేల రూపాయలు అప్పు కోసం వెళ్తే వారు ముందస్తుగా వెయ్యి రూపాయలు పట్టుకొని 9 వేల రూపాయలు ఇచ్చేవారు.. సకాలంలో 10 వేల రూపాయలు చెల్లించకపోతే ఎక్కువ వడ్డీ వేసి వసూలు చేసేవాళ్ళు.. వాలంటీర్ ద్వారా జగనన్న తోడు పథకం గురించి తెలుసుకొని దరఖాస్తు చేసుకోవడం ద్వారా 10 వేల రూపాయలు నేరుగా నా బ్యాంక్ ఖాతా నందు జమ అయింది.. ఆ డబ్బులతో కూరగాయల బంకు పెట్టుకొని ఎక్కువ కూరగాయలు తెచ్చుకుని అమ్ముకుంటున్నాను.. రోజుకి 500 నుండి 800 వరకు లాభం పొందుతున్నాను . నేను నా కుటుంబం చాలా సంతోషంగా జీవనం సాగిస్తున్నాం.

# 'పుష్ప 2'.. ఈ లెక్కలు తెలుసా?

'పుష్ప ది రైజ్' తో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు. ఒకే ఒక్క మూవీతో దేశ వ్యాప్తంగా తన పేరు మారుమోగేలా చేశాడు. స్టార్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కించిన ఈ సినిమా దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా మూవీగా విడుదలైన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ. 360 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది.



హిందీలోనూ రికార్డులు సృష్టించింది.త్వరలో ఈ మూవీకి సీక్వెల్ గా 'పుష్ప 2' సెట్స్ పైకి రానున్న విషయం తెలిసిందే. ఆగస్టులో సెట్స్ పైకి రానున్న ఈ సినిమా బడ్జెట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 'పుష్ప ది రైజ్' గా రూపొందనున్న ఈ మూవీ కోసం ఏకంగా మేకర్స్ రూ. 350 కోట్లు ఖర్చు చేయబోతున్నారట. దక్షిణాదిలో తెరపైకి రాబోతున్న మరో భారీ బడ్జెట్ మూవీగా 'పుష్ప 2 'నిలబోతోంది. 'పుష్ప' హిందీతోనూ భారీ వసూళ్లని రాబట్టడంతో 'పుష్ప 2'పై కూడా అంచనాలున్నాయి. ఈ విషయాన్ని గమనించిన హీరో అల్లు అర్జున్ పార్ట్ 2 విషయంలో తన పారితోషికాన్ని రికార్డు స్థాయిలో పెంచినట్టుగా గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే.దర్శకుడు సుకుమార్ కూడా భారీగానే డిమాండ్ చేస్తున్నారట. దీనికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త తాజాగా బయటికి వచ్చింది. అల్లు అర్జున్ పార్ట్ 2 కు గానూ ఏకంగా రూ. 125కోట్లు పారితోషికంగా తీసుకుంటున్నారట. ఇక దర్శకుడు సుకుమార్ కూడా భారీగానే పెంచేశారని ఆయన రూ. 75 కోట్ల మేర డిమాండ్ చేస్తున్నారని తెలిసింది. దీంతో ఇద్దరి రెమ్యునరేషనే ఏకంగా రూ. 200 కోట్లు అవుతోందని ఇన్ సైడ్ టాక్. సినిమా బడ్జెట్ కోసం రూ. 350 కోట్ల బడ్జెట్ లో ప్రచార ఖర్చులతో కలిపి రూ.150 కోట్లు మాత్రమే ఖర్చు చేయబోతున్నారట.మిగతా మొత్తం హీరో అల్లు అర్జున్ దర్శకుడు సుకుమార్ ఖాతాలోకి వెళ్లనుందని వార్తలు వినిపిస్తున్నాయి. మేకర్స్ కు ఇది నిజంగా షాకింగ్ న్యూసే అయినా హీరో అల్లు అర్జున్ దర్శకుడు సుకుమార్ డీల్ కు ఎదురుచెప్పలేని పరిస్థితి. ఇక దీనికి తోడు మేకర్స్ కి మరో డిమాండ్ ని కూడా పెట్టారట. ఈ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ నాన్ థియేట్రికల్ బిజినెస్ ని కూడా స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాత్రమే చూసుకుంటారని ఆయనని కాదని ఎలాంటి డీల్స్ పెట్టుకోవద్దని బన్నీ కండీషన్ గా తెలుస్తోంది.ఇదిలా వుంటే మేకర్స్కి బన్నీ సుక్కు మరో షాక్ ఇచ్చారట. ఈ మూవీకి వచ్చే లాభాల్లో ఈ ఇద్దరికి 40 శాతం వాటా ఇవ్వాలన్నది తాజా కండీషన్ గా వినిపిస్తోంది. ఒన్న కండీషన్ లతో సెట్స్ పైకి రానున్న 'పుష్ప 2' ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఆగస్టులో ప్రారంభం కానున్న ఈ మూవీని వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారట. ఈ ఒప్పందం కారణంగా షూటింగ్ ని ఫాస్ట్ గా పూర్తి చేస్తానని దర్శకుడు సుకుమార్ మేకర్స్ కి హామీ ఇచ్చినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.

# మెగాస్టార్ – సూపర్ స్టార్ లతో 'లైగర్' గ్యాంగ్..!

డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ నటించిన లేటెస్ట్ మూవీ "లైగర్". 'సాలా క్రాస్ బ్రీడ్' అనే ట్యాగ్ లైన్ తో రూపొందిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ ఫిలిం రిలీజ్ కు రెడీ అయింది. పాన్ ఇండియా స్థాయిలో ఆగస్ట్ 25న విడుదల కానుంది.'లైగర్' నుంచి ఇటీవల



విడుదలైన ట్రైలర్ మరియు 'అకిడి పక్డి' - 'వాట్ లగా దేంగే' పాటలు మంచి రెస్పాన్స్ తెచ్చుకొని.. సినిమాపై హైప్ తీసుకొచ్చాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో దూకుడుగా ప్రమోషన్స్ చేస్తున్న ఎఆ అండ్ టీమ్.. ఆదివారం ముంబై లోని ఒక మాల్ లో సందడి చేశారు. ఈ క్రమంలో తాజాగా 'గాడ్ ఫాదర్' సెట్ ను చిత్ర బృందం సందర్శించింది.'గాడ్ ఫాదర్' కోసం ప్రత్యేకంగా వేసిన సెట్ లో మెగాస్టార్ చిరంజీవి మరియు బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ లపై ప్రస్తుతం ఓ స్పెషల్ సాంగ్ ను షూట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'లైగర్' టీమ్ తమ సినిమా కోసం ఇద్దరు అగ్ర హీరోల ఆశీస్సులు తీసుకున్నారు. స్టార్స్ ఇద్దరూ టీమ్ మొత్తానికి శు భాకాంక్షలు తెలిపారు.మెగాస్టార్ - సూపర్ స్టార్ లతో 'లైగర్' మీట్ కు సంబంధించిన ఫొటోని విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇందులో చిరు - సల్మాన్ ఇద్దరూ స్పెషల్ కాస్ట్యూమ్స్ లో స్టైలిష్ గా ఉండగా.. వారితో పాటుగా పూరీ - ఛార్మీ కౌర్ - వీడీ కనిపిస్తున్నారు. 'గాడ్ ఫాదర్' సినిమాలో పూరీ జగన్నాథ్ అతిథి పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే 'లైగర్' సినిమాని పూరీ కనెక్ట్స్ - ధర్మ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పూరి - ఛార్మి - కరణ్ జోహార్ మరియు అపూర్వ మెహతా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విష్ణు శర్మ సినిమాటోగ్రాఫర్ గా.. కెచా స్టంట్ డైరెక్టర్ గా వర్క్ చేశారు.విజయ్ దేవరకొండ సరసన అనన్య పాండే హీరోయిన్ గా నటించింది. బాక్సింగ్ లెజెండ్ మైక్ టైసన్ ఈ సినిమాతో ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీదకు ఎంట్రీ ఇస్తున్నాడు. రమ్య కృష్ణ- రోనిత్ రాయ్ - విషు రెడ్డి - అలీ - మకరంద్ దేశ్ పాండే మరియు గెటప్ శ్రీను ఇతర పాత్రలు పోషించారు.'లైగర్' చిత్రాన్ని హిందీ తెలుగు తమిళం కన్నడ మరియు మలయాళ భాషల్లో భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇది పూరీ మరియు వీడీ లకు ఫస్ట్ పాన్ ఇండియా మూవీ. మరి ఈ చిత్రంతో ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తారో వేచి చూడాలి.

# సూర్య గెస్ట్ రోల్ పాన్ ఇండియాలో కాక!

కోలీవుడ్ స్టార్ సూర్య రేంజ్ పాన్ ఇండియాలో మామూలుగా లేదిప్పుడు. 'విక్రమ్' సినిమా క్లైమాక్స్ రొలెక్స్ పాత్రలో ఐదు నిమిషాలే కనిపించినా థియేటర్లు దద్దరిల్లిపోయాయి. పాన్ ఇండియాలోనే థియేటర్లన్నీ షేక్ అయిపోయాయి. ఈ విషయం గురించి విశ్వనటుడు కమల్ హాసన్ ఎంత గొప్పగా చెప్పారో తెలిసిందే. తమ్ముడు సూర్య అంటూ సంబోదించి తమ బాండింగ్ గురించి చెప్పకనే చెప్పారు.ఓ యూనివర్సల్ స్టార్ అలా స్పందించడం అంటే చిన్న విషయం కాదు. అతను ఎంతో పెద్ద స్టార్ అయితేనే దిగ్గజాలు అంతలా రియాక్ట్ అవుతుంటారు. తమిళ్..తెలుగులో సూర్య కోట్ల రూపాయలు మార్కెట్ కల్గిన పెద్ద స్టార్. విక్రమ్ సక్సెస్ తో పాన్ ఇండియాలోనూ ఫేమస్ అయ్యాడు. అలాగే ఇటీవల రిలీజ్ అయిన 'రాకెట్రీ' లోనూ సూర్య గెస్ట్ రోల్



పోషించిన సంగతి తెలిసిందే..ఇందులో సూర్య తన రియల్ లైఫ్ పాత్రనే పోషించి ఆకట్టుకున్నాడు. ఇంటర్వ్యూయర్ గా ఆద్యంతం మెప్పించాడు. విమర్శకుల మెచ్చిన చిత్రంగా రాకెట్రీ నిలిచింది. ఆ రకంగా సినిమా సక్సెస్ లో నడిప్పన్ నాయగన్ కి చోటు దక్కింది. ఒక ఇటీవలే సూర్య నటించిన 'ఆకాశమే నీ హద్దురా' ఏకంగా ఐదు విభాగాల్లో జాతీయ అవార్డులనే ఎగరేసుకుపోయిన సంగతి తెలిసిందే.ఈ సినిమాకి గానూ సూర్య ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నారు. దీంతో సూర్య ఉ త్తరాది రాష్ట్రాల్లో మరింత ఫేమస్ అవుతున్నాడు. అవార్డులు.రివార్డులతో ఇంటా..బయటా హాట్ టాపిక్ గా నిలుస్తున్నాడు. తాజాగా 'ఆకాశమే నీ హద్దురా' బాలీవుడ్ లో రీమేక్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో సూర్య పోషించిన పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తున్నారు.అయినా సూర్యని రీమేక్ వెర్షన్ కూడా వదిలిపెట్టలేదు. ఈ చిత్రంలో గెస్ట్ పాత్రకి నడిప్పన్ నాయగన్ సూర్యని ఎంపిక చేసినట్లు సమాచారం. అక్షయ్ అభ్యర్థన మేరకు సూర్య ఒకే చెప్పినట్లు తెలుస్తోంది. సూర్యని గెస్ట్ గా దించి సక్సెస్ అందుకోవాలన్నది అక్షయ్ ప్లాన్ గా కనిపిస్తుందిఈ సందర్భంగా సూర్య గత గెస్ట్ అప్పీరియన్స్ ఇచ్చిన చిత్రాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'చెన్నైఇల్ ఒరు నాల్'.. 'నినాయ్ తాతు యారో'..'కడియ కుట్టి సింగం' చిత్రాల్లో గెస్ట్ రోల్స్ తో మెప్పించారు. ఆ సాఇనిమాలు కమర్శియల్ గా కోలీవుడ్ లో పెద్ద విజయాన్ని అందుకున్నాయి. ఆ రకంగా సూర్య గెస్ట్ అప్పీరియన్స్ సక్సెస్ సెంటిమెంట్ కి దశాబ్ధాల క్రితమే పునాది పడిందని తెలుస్తుంది.

# హార్దిక్ పాండ్యా అరుదైన ఘనత! టీమిండియా తొలి ఆల్‌రౌండర్‌గా..




వెస్టిండీస్‌తో మూడో టీ20లో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో మొత్తంగా నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన హార్దిక్.. కేవలం 19 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీశాడు. రెండో టీ20లో విండీస్ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఓపెనర్ బ్రాండన్ కింగ్‌ను పెవిలియన్‌కు పంపాడు. ఇక ఈ కీలక వికెట్ తన ఖాతాలో వేసుకోవడం ద్వారా హార్దిక్ పాండ్యా అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. టీమిండియా తరఫున టీ20 ఫార్మాట్‌లో 50 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. అదే విధంగా పొట్టి క్రికెట్‌లో 800కు పైగా పరుగులు, 50 లేదంటే అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన ఆల్‌రౌండర్ల జాబితాలో చోటు సంపాదించాడు.ఈ క్రమంలో విండీస్ దిగ్గజం డ్వేన్‌బ్రావో, బంగ్లాదేశ్ సీనియర్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ వంటి ఆటగాళ్ల సరసన నిలిచాడు. ఈ ఘనత సాధించిన భారత తొలి ఆల్‌రౌండర్‌గా రికార్డు సృష్టించాడు. కాగా విండీస్‌తో మూడో టీ20లో హార్దిక్ పాండ్యా బ్యాటర్‌గా మాత్రం విఫలమయ్యాడు. ఆరు బంతులు ఎదుర్కొని 4 పరుగులు చేసి అవుటయ్యాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే రోహిత్ సేన ఏడు వికెట్ల తేడాతో గెలుపొంది ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది.ఫిట్‌నెస్ సమస్యలు అధిగమించి.. ఐపీఎల్-2022తో ఫామ్‌లోకి వచ్చిన హార్దిక్ పాండ్యా రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. క్యాష్ రిచ్‌లీగ్‌లో కొత్తగా ఎంట్రీ ఇచ్చిన గుజరాత్ టైటాన్స్‌కు సారథ్యం వహించి ట్రోఫీ అందించాడు. ఈ క్రమంలో టీమిండియా తరఫున రీఎంట్రీ ఇచ్చాడు. ఐర్లాండ్ పర్యటనలో కెప్టెన్‌గా వ్యవహరించి టీ20 సిరీస్ గెలిపించాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాణిస్తూ జట్టులో కీలక ఆటగాడిగా తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**